# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.24.08.2018.**

## ప్రముఖ వ్యక్తి ఇంటిలో పని చేసి, మానివేసి, తిరిగి ఆ ఇంట్లో దొంగతనానికి పాల్పడిన మహిళ మరియు అమెకు సహకరించిన వ్యక్తి అరెస్ట్

***వారి ఇద్దరి వద్ద నుండి సుమారు రూ. 2.90 లక్షల విలువైన 10 గ్రాముల బంగారం మరియు 6.500కేజీల వెండి స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి. హెచ్. ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో జరుగుతున్న దొంగతనాలు నియంత్రణ నిమిత్తం క్రైమ్ డి.సి.పి శ్రీమతి రాజకుమారి ఐపిఎస్ గారి పర్యవేక్షణలో సిసిఎస్ పోలీసులు నేరస్థలాన్ని మరియు నేరం జరిగిన విధానాన్ని పరిశీలించిన తరువాత అక్కడ పని చేస్తున్న వారు మరియు పని చేసి మాని వేసిన వారిపైన మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి, పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అనుమానాస్పద వ్యక్తులు కదలికపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది. 24. 08. 2018న సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ, శివాలయము రోడ్డులో, శ్రీరామచంద్ర కాంప్లెక్స్ వద్ద అనుమానంగా తచ్చాడుతున్న ఒక మహిళను మరియు తనతో వివాహేతర సంబంధం ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో **పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని కానూరు, తాడిగడప 100 అడుగుల రోడ్డులో నివాసం ఉంటున్న ఒక ప్రముఖ వ్యక్తి ఇంటిలో** గతంలో పని చేసి మానివేసి, తిరిగి ఆ ఇంటిలో ఎవరూ లేని సమయంలో వీరిద్దరూ కలసి దొంగతనం చేసినట్లు వెల్లడి కావడంతో నిందితులిద్దరిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి సుమారు రూ. 2. 90 లక్షల విలువ చేసే 10 గ్రాముల బంగారపు వస్తువులు మరియు వెండి వస్తువులు సుమారు 6 కేజీల 500 గ్రాములు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విచారణలో... విజయవాడ, పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధి, మురళీనగర్‌కు చెందిన 30 సంవత్సరాల మహిళ మరియు 25 సంవత్సరాల వ్యక్తితో గత కొంత కాలంగా వివాహేతర సంబంధం ఏర్పరుచుకుని మురళీనగ్‌లో ఒక ఇంటిని అద్దెకు తీసుకుని నివాసం ఉంటుంది. మహిళా నిందితురాలు కానూరు, 100 అడుగుల రోడ్డులో ఉండే ఒక ప్రముఖ వ్యక్తి ఇంటిలో పని చేస్తూ గత మూడు నెలల క్రితం పని మానేసింది. తనతో వివాహేతర సంబంధం నెరపుతున్న వ్యక్తితో కలసి చెడు వ్యసనాలకు అలవాటుపడిన మహిళ మరియు మగ వ్యక్తి ఇద్దరు కలసి తేలిగ్గా డబ్బు సంపాదించడానికి దొంగతనం చేయాలని నిర్ణయించుకుని అందుకు గతంలో మహిళా నిందితురాలు పని చేసి మానేసిన ఇంటిని ఎంచుకున్నారు. నేరం చేయాలనుకున్న ఇంట్లో గతంలో పని చేయడం వలన ఏ వస్తువు ఎక్కడ ఉంటుంది అనేది ఆ మహిళకు పూర్తిగా తెలవడంతో దొంగతనం చేయడానికి ఇద్దరు కలసి పథకం పన్నారు. దొంగతనం పథకం అమల్లో భాగంగా ఇద్దరు నిందితులు కలసి ది. 19. 06. 2018 మరియు 07. 08. 2018 తేదిలలో రెండు పర్యాయాలు ఆ ఇంటి యజమాని ఇంట్లోలేని సమయాన్ని ఆసరాగా తీసుకుని ఇంటి వెనుకవైపున ఉన్న గోడను మగ వ్యక్తి సహాయంతో ఆ మహిళ ఎక్కి, ఇంటిలో ప్రవేశించి బంగారం మరియు వెండి వస్తువులను ఎవరికీ అనుమానం రాకుండా దొంగిలించడం జరిగింది.

ఈ క్రమంలో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెనమలూరు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి. సి. ఎస్ పోలీసు వారికి పంపగా సి. సి. ఎస్ పోలీసులు అనుమానితుల కదలికల పై నిఘా ఏర్పాటు చేసి సిసిఎస్ పోలీసు వారికి అందిన సమాచారం మేరకు ది. 24. 08. 18న విజయవాడ, శివాలయము రోడ్డులో, శ్రీరామచంద్ర కాంప్లెక్స్ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న పై నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి దొంగిలించిన సొత్తు మొత్తం సుమారు రూ. 2. 90 లక్షల విలువ చేసే 10 గ్రాముల బంగారపు వస్తువులు మరియు వెండి వస్తువులు సుమారు 6 కేజీల 500 గ్రాములు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--